TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 292 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.18.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## 'సర్'పై అపోహలొద్దు

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియపై ప్రజలు అపోహ పడొద్దని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందనీ, దాదాపు 25 ఏళ్లకు మళ్లీ ఈ ప్రక్రియ మళ్లీ జరుగుతోందని తెలిపారు. సర్ ప్రక్రియలో బాగంగా 'జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. 'బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వో) ప్రతి ఇంటిని సందర్శించి రెండు ప్రతుల ఓటరు నమోదు ఫారంలను అందజేస్తారు. బీఎల్‌వో ఇంటిని సందర్శించినప్పుడు ఇల్లు తాళం వేసి ఉంటే, కనీసం మూడు సార్లు సందర్శిస్తారు. ఓటర్లు తమ నమోదు ఫారంలను ఆన్‌లైన్‌లో కూడా డౌన్లోడ్ చేసుకుని పూరించి సమర్పించవచ్చు.



ఓటర్లు తమ పేరు లేదా తమ తల్లిదండ్రులు, తాత లేదా అమ్మమ్మ పేర్లు 2002 ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితాలో ఉన్నట్లయితే వాటి వివరాలను కూడా నమోదు చేయవలసి ఉంటుంది. అయితే అది మ్యాండెటరీ కాదు. ఆధార్ కార్డుతో పాటు 12 గుర్తింపు కార్డులు చెల్లుబాటు అవుతాయి. నిర్దిష్ట సమయంలో నమోదు ఫారం సమర్పించలేని ఓటర్లు, క్లెయిమ్ లు, అభ్యంతరాల కాలంలో నిర్దేశిత ప్రకటన ఫారంతో పాటు ఫారం-6 సమర్పించి పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు' అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలు సమర్పించని ఓటర్ల విషయంలో ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలు విచారణ చేస్తారని అన్నారు. విచారణ సమయంలో అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. అయినా జాబితాపై అభ్యంతరాలుంటే ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి (ఈఆర్‌వో) తీసుకున్న ఏ నిర్ణయంపైనైనా ప్రజాప్రాతినిధ్య చట్టం-1950 లోని సెక్షన్ 24(ఖ) ప్రకారం జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేయవచ్చన్నారు. మొదటి అప్పీల్ అధికారి నిర్ణయంపై 25 24(ఎ) ప్రకారం రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్షన్ రూల్స్ 1960లోని రూల్ 27 ప్రకారం ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో)కు రెండో అప్పీల్ చేయవచ్చని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో సర్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నేషనల్ రిజిస్ట్రర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సీ) తెలంగాణకు వర్తించదని స్పష్టం చేశారు.

ఆన్‌లైన్‌లో అవకాశం

సర్ నమోదు ఆన్‌లైన్‌లో voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంలు సేకరించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. ఓటరు జాబితా ముసాయిదాను రాజకీయ పార్టీలకు ఇవ్వడంతో పాటు వెబ్‌సైట్‌లోనూ పెడతామన్నారు. జులై 31న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని పేర్కొన్నారు. అభ్యంతరాల అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు.

తెలంగాణ సర్ షెడ్యూల్

కార్యక్రమం కాలపరిమితి

1).సన్నాహం/శిక్షణ/ముద్రణ .........15.06.2026 నుంచి 24.06.2026 వరకు

2). గృహ సర్వే కాలం....... 25.06.2026 నుంచి 24.07.2026 వరకు (బీఎల్‌వోల ఇంటింటి సందర్శనలు)

3).పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ....... 24.07.2026 నుంచి 31.07.2026 వరకు

4). ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ ............31.07.2026

5).అభ్యంతరాలు, క్లెయిమ్ ల దాఖలు కాలం ............31.07.2026 నుంచి 30.08.2026వరకు

6). నోటీసుల జారీ, విచారణ క్లెయిమ్‌లు/ అభ్యంతరాల పరిష్కారం......... 31.07.2026 నుంచి 28.09.2026వరకు

7). తుది ఓటరు జాబితా ప్రచురణ.................. 01-10-2026

సర్ మ్యాపింగ్ అధికారులు, సిబ్బంది, ఇతర వివరాలు

1). మొత్తం ఓటర్లు ...... 3,39,24,664

2). మ్యాపింగ్ చేసినవి ...... 2,18,39,741

3). మ్యాపింగ్ పర్సెంటేజ్ ..... 64.38

4). జిల్లా ఎన్నికల అధికారులు ..... 33

5).ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ (ఈఆర్‌వో) ....... 119

6)అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ (ఏఈఆర్‌వో).. 867

7)బీఎల్‌వో సూపర్‌వైజర్స్ ............ 3,596

8)బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్‌వో) .......... 35,985

## సుప్రీంకోర్టులో పెరగనున్న జడ్జీల సంఖ్య..రాష్ట్రపతి ఆమోదం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న 96 వేల కేసుల నేపథ్యంలో, న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచుతూ కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గించి, కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తుందని భావిస్తున్నారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య ఆందోళనకరంగా మారడంతో, ఈ చర్య అవసరమైంది.

## బండి సంజయ్ ని భర్తరఫ్ చేయండి: కేటీఆర్




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గంలో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం మిన్నకుండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బాలికకు అన్యాయం చేయాలని చూశాయని, కానీ, ఆమెకు న్యాయం జరగాలని నిలబడి పోరాడింది బీఆర్ఎస్ పార్టీయే తెలిపారు. బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటం వల్లే బాలికకు కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రధానమంత్రి మోడీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారు. ఇది కేవలం నినాదాలకే పరిమితమైందని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన నిందితుడిని దాచి ఉంచి,

బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసింది కేంద్రమంత్రే అని తెలిపారు. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు.. భారత దేశానికే అవమానకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## భూముల ధరలు పెంచుతాం

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని భూముల ధరలను ఈనెలాఖరులోగా పెంచుతామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూముల ధరలను సవరించి అమల్లోకి తెస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2022లో ఆర్నెల్లు తిరగకుండానే రెండు సార్లు భూముల ధరలను అశాస్త్రీయ పద్ధతిలో పెంచిందని గుర్తు చేశారు.జూన్ రెండున రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ప్రారంభిస్తామని వివరించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన నిధుల కోసం ఈ ఏడాది మార్చి నుంచి ఎదురుచూస్తున్నామని అన్నారు. కేంద్రం ఒక్కో ఇంటికి సుమారు రూ.1.13 లక్షల వాటా విడుదల చేయాల్సి ఉందని వివరించారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయన్న నమ్మకంతో ఇందిరమ్మ లబ్దిదారులకు తుది విడత బిల్ ఆపామని అన్నారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి గ్రామీణ ప్రాంతానికి ఒక ఇల్లు కూడా మంజూరు కాలేదన్నారు.



కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు తాను కూడా ప్రాతినిధ్యం చేశానని గుర్తు చేశారు. ఆ నిధుల విడుదల కోసం ప్రయత్నిస్తూ మరోవైపు ప్రస్తుతం పూర్తయిన ఒక్కో ఇంటికి రూ.1.60 లక్షలు తాత్కాలికంగా ఆపామని వివరించారు. ఒకవేళ కేంద్రం మరో 15-20 రోజుల్లోగా విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ఆ నిధులను భరించి లబ్దిదారులకు అందజేస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో తొలివిడత మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇంతవరకు సుమారు 1.32 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని చెప్పారు. జూన్ నెలాఖరుకల్లా 68-72 వేల ఇండ్లు శ్లాబ్‌ల నిర్మాణం పూర్తవుతుందన్నారు.

రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ రెండున ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తారని చెప్పారు. గోడలు, బేస్‌మెంట్ లెవెల్, శ్లాబ్ వరకు ఉన్న గోడలు, శ్లాబ్ లేని ఇండ్లకు కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని వివరించారు. రాష్ట్రంలో ఒక్కో నియోజకవర్గానికి ఎన్ని ఇండ్లు మంజూరు చేయాలనే అంశాన్ని కూడా ఈనెల 21న క్యాబినెట్‌లో చర్చించి ప్రకటిస్తామని అన్నారు. ఈ సారి ప్రత్యేకంగా కలెక్టర్లు లేదా అదనపు కలెక్టర్లు, డిఎఫ్ఓలను సమావేశపరిచి రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దులపై చర్చించి రోవర్ల సాయంతో సరిహద్దుల గుర్తింపుపై ఒక అవగాహన కల్పించామని మంత్రి పొంగులేటి చెప్పారు. సరిహద్దులను కచ్చితంగా ఖరారు చేసేలా ఆదేశించామన్నారు. 1/70 సమస్యపై కూడా చర్చించామని అన్నారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల నుంచి రెవెన్యూ, అటవీ శాఖల మధ్య భూ సరిహద్దు వివాదాలు ఉన్నాయనీ, వాటి పరిష్కారానికి ఉమ్మడి సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపబోతామన్నారు.

రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సమగ్ర సర్వే కార్యక్రమం చేపడతామని అన్నారు. రిజిస్ట్రేషన్ల సమయంలో సర్వర్ల డౌన్ అంశంపై దృష్టి సారించి కొత్త సాఫ్ట్ వేర్ ఏర్పాటుకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. మారు రూ.14.08 కోట్లతో టెండర్ ఖరారు అయిందన్నారు. మరో 3-4 నెలల్లో ఈ సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉండిపోయిన డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి పాతరేట్లతో పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను కోరామన్నారు. అత్యధిక శాతం ఈ పనుల పూర్తికి ముందుకు రానందున లబ్దిదారులను ఎంపిక చేసి వారికే మిగిలిన మొత్తాన్ని ఇస్తూ వారిచేతనే పూర్తిచేయించేలా నిర్ణయించామని అన్నారు. ఈనెలాఖరులోగా ఇటువంటి ఇండ్లను గుర్తించేలా కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు.

పలు ప్రాంతాల్లో పదికిపైగా ఇండ్లు కలిగిన టవర్లను గుర్తించి వాటికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ, వాటి దిగువ కమర్షియల్ షాపులను లీజుకు బదులు పూర్తిగా బహిరంగ వేలంలో విక్రయించి ఆ మొత్తాన్ని ప్రభుత్వ ప్రాతినిధ్యం కలిగిన పాలక వర్గాల అకౌంట్‌లో వేయాలని నిర్ణయించామని మంత్రి పొంగులేటి చెప్పారు. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు సుమారు 38 వేల డబుల్ బెడ్రూం ఇండ్లకు లబ్దిదారులను ఖరారు చేసిందన్నారు. తాము సర్వే నిర్వహిస్తే వారిలో సుమారు 16వేల మంది ఆ ఇండ్లలోకి వెళ్లలేదని చెప్పారు. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ఉంటూ రోజూ సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించలేని పేదలకు వారు ఉన్న ప్రాంతాలకు సమీపంలోనే ఇండ్లను కేటాయించాలని నిర్ణయించామని అన్నారు. అర్హులను ఎంపిక చేసి యుద్ధ ప్రాతిపదికన కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. జీహెచ్ ఎంసీ పరిధిలో మూడు కార్పొరేషన్లలో పేదలకు ఇండ్ల సౌకర్యం కల్పిస్తామని అన్నారు.ఒకే స్థలంలో అన్నదమ్ములు ఇందిరమ్మ ఇండ్లను వన్ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునే అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.

## మూడు నెలలు నిర్మాణ పనులు.. ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాను నేటి నుంచి తాత్కాలికంగా మూసివేశారు. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కోసం మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. రామంతాపూర్, హబ్సీగూడ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక నుంచి బీరప్పగూడ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని చేరుకునే మళ్లింపు చర్యలు చేపట్టారు. జీహెచ్ఎంసీ కార్యాలయం పక్కనున్న వరంగల్ బస్టాప్‌ను ఇప్పటికే నల్లచెరువు కట్ట వద్దకు మార్చిన సంగతి తెలిసిందే. నాగోల్, ఎల్బీనగర్ వైపు నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు హయత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి లేదా సర్వీస్ రోడ్డు మార్గాన ఘట్‌కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోనున్నాయి. ఫీర్జాదిగూడ వైపు నుంచి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందు ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ చేరుకుని, అక్కడ యూటర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సి ఉంటుంది.

ఫీర్జాదీగూడ నుంచి నాగోలు వెళ్లాంటే ఉప్పల్ భగాయత్ లేఅవుట్ ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది. నాగోలు నుంచి వరంగల్ వైపు వాహనాలు కూడా భగాయత్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. హబ్సీగూడ నుంచి నాగోలు వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవు.

# యువత మత్తుకు బానిస కావొద్దు

## చామనపల్లి గ్రామంలో సర్పంచ్ అయిట్ల లక్ష్మీ సుదర్శన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు : ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ ఐ శ్రావణి:
## గౌరవ అతిథిగా విచ్చేసిన ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి



ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరికి, నిర్మల్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఐట్ల సుదర్శన్ కు తన మ్యాజిక్ తో పుష్పగుచ్చం అందిస్తున్న ఆర్టిస్ట్ తిరునగిరి సుధాకర్:



ఎస్సై శ్రావణి గారిని, ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరిని సన్మానిస్తున్న చామనపల్లి సర్పంచ్ శ్రీమతి శ్రీ లక్ష్మీ సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి

నిర్మల్ జిల్లా మే 17 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం చామన్ పల్లి గ్రామంలో శనివారం రాత్రి 8 గంటల నుండి 11 గంటల వరకు మత్తుకు యువత జీవితం చిత్తుకావద్దని, ఆత్మహత్యలు చేసుకోవద్దని గంజాయి గుట్కా బీడీ సిగరెట్ తంబాకు వంటి వ్యసనాలకు ప్రజలు దూరంగా ఉండాలని, వీటి వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, కిడ్నీ ఫెయిల్యూర్, గుండెపోటు వంటి ప్రమాద భరితమైన జబ్బులు వచ్చి కుటుంబానికి దూరమయ్యే అవకాశాలు ఉంటాయని, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపినట్టు అయితే, రోడ్డు ప్రమాదాలకు గురై, కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుందని కాబట్టి వ్యసనాలకు దూరంగా ఉండి, ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకోవాలని, లేనట్టయితే ఆసుపత్రులలో లక్షలలో డబ్బులు వెచ్చించవలసి ఉంటుందని, చివరికి కుటుంబ సభ్యుడు ప్రాణం పోయినా అతిశయోక్తి లేదని డాక్టర్ సాప పండరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ శ్రావణి డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేయడం గురించి, మైనర్ పిల్లలు డ్రైవ్ చేయడం గురించి వచ్చే ప్రమాదాల గురించి ప్రజలలో చక్కని అవగాహన తీసుకోవచ్చారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనములు ఇచ్చినట్టయితే ప్రమాదాలకు గురై ప్రాణాల మీదికి వస్తాయని, అనవసరంగా ఇబ్బందులకు గురికా వద్దని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారుడు మిమిక్రీ ఆర్టిస్ట్ తిరుమలగిరి సుధాకర్ మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాల గురించి మాట్లాడే బొమ్మతో చక్కగా వివరించి చూపరులను ఆకట్టుకున్నాడు. ఈ సందర్భంగా చామనపల్లి ఉప సర్పంచ్ గంగారెడ్డి, చింతల్ చందా సర్పంచ్ వాడ్నాల వెంకట్, చామన్ పల్లి పాలకమండలి, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు భూమన్న, గ్రామస్తులు, యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా సాగాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా మే 17 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఆదివారం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, లక్ష్మణచందా మండలంలోని రాచాపూర్, సోన్ మండలం బొప్పారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రిజిస్టర్లను పరిశీలించారు. అన్ని రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలన్నారు. ధాన్యం నిర్ణీత తేమ శాతానికి రాగానే తూకం వేసి, లారీల ద్వారా గోదాములకు తరలించాలన్నారు. తూకం వేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రాల్లో నిలువ ఉండకూడదని పేర్కొన్నారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం గంజాల్ గ్రామంలోని రైస్ మిల్లును తనిఖీ చేశారు, రైస్ మిల్లులో ధాన్యం అన్లోడింగ్ అవుతున్న తీరును పరిశీలించారు. అన్లోడింగ్ ప్రక్రియ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలన్నారు. సరిపడినంత మంది హమాలీలతో ఎప్పటికప్పుడు అన్లోడింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుంటూ ఉండాలని తెలిపారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య

## విద్య ద్వారానే సమాజ వికాసం..
## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..





జగిత్యాల అమృత్ తెలంగాణ మే 17: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పాల్గొన్నారు.విద్యా వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మరియు ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడానికి నాణ్యమైన భోజనం అందించాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పూట అల్పాహార పథకం ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు. విద్యతోనే సమాజ మార్పు అని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి భావిస్తున్నారని వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థులు చదువులో రాణించి మంచి ఫలితాలు సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో పదవ తరగతిలో 98. 88% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖ అధికారులను జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రూ. 8కోట్ల అంచనాతో ప్రతిపాదన లు పంపినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించి నగదు పురస్కారాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

## విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
## ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు



ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులను చేర్పించాలి కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లామే 17 అమృత్ తెలంగాణ నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లాలో విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తోందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యాబోధన అందిస్తున్నారని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ బడుల్లోనే విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి అనేక మంది ప్రపంచస్థాయిలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, యానిమేషన్, డాన్స్, పెయింటింగ్ వంటి రంగాల్లోనూ ప్రతిభ కనబర్చాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారని, ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఏసీజీఈ పరమేశ్వర్, అధికారులు, ఎంఈఓలు, విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఐఐటి మెయిన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వేములకుర్తి గ్రామ విద్యార్థిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంస పట్ల సన్మానం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 17 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామనికి చెందిన బస మల్లేష్ కుమార్తె బస హారిక మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల ఆల్ ఇండియా ఐఐటి మెయిన్స్ పరీక్షలలో అత్యుత్తమ పర్సంటేజ్ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా విద్యార్థి హారిక ప్రశంసలు పొందింది. అదివారం గ్రామపంచాయతీ కార్యలయం లో గ్రామ సర్పంచ్ తరి రామానుజం ఆధ్వర్యంలో విద్యార్థిని హారికను శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,నాయకులు పెంట లింబాద్రి,వార్డు సభ్యులు గుండ మౌనిక ,నాయకులు ఎడిపెల్లి మురళి,బుర్రి లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చ జెండా ఊపి బస్సును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్




బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ అనేక సంవత్సరాల నుంచి మారుమూల ప్రాంతాల ప్రయాణికుల దృష్ట్యా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆర్టీసీ అధికారులు, మంత్రి తో మాట్లాడి నియోజకవర్గంలో కొత్తగా 11 బస్సులను నడపడానికి అనుమతి పొంది ఈరోజు నెరడిగొండ నుంచి కుంటాల, నెరడిగొండ నుంచి బోథ్ వయా వడూర్ కి వెళ్లే బస్సును పచ్చ జెండా ఊపి బస్సులో ప్రయాణించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రామాలయం నిర్మాణానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తా : ఆడే గజేందర్

## 10 లక్షలతో మండపం నిర్మాణానికి త్వరలో భూమిపూజ



ఆడే గజేందర్ ను సన్మానిస్తున్న గ్రామ ప్రజలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న నూతన రామాలయానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తెలిపారు నేడు తేజాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, రామాలయం కమిటీ సభ్యులు కలిసి ఆడే గజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. దీనికి స్పందించిన ఆడే గజేందర్ రామాలయం మందిరం అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే రామాలయం మందిరం వద్ద రూ.10 లక్షల వ్యయంతో మండపం నిర్మాణం చేపట్టి, త్వరలోనే భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రామాలయం కమిటీ సభ్యులు ఆడే గజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# వేములకుర్తి లో పెద్దమ్మ పండుగ - ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 17 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ఆదివారం క్రింది వాడకట్టు పెద్దమ్మ ఆలయం పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కుల పెద్ద మనుషులు అమ్మవారికి పసుపు కుంకుమ ,చిరా,సార తదితర పూజ సామాగ్రిలను పోతరాజుల విన్యాసాల మధ్య ప్రదాన విదులగుండా దప్పు చప్పులతో ఎదుర్కొంటూ వెళ్లి పెద్దమ్మ అలయం లో అమ్మవారికి మెక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిచి పాడిపంట పిల్లా, జల్లా చల్లగా ఉంచలని అమ్మవారిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం ,సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, నాయకులు పెంట లింబద్రి,దేశెట్టి రాజరెడ్డి,అసతి పెద్ధరాజం,పోతరాజు శివరాజం,పెద్దమనుషులు గుమ్మల నరేష్,గుడ రాజేంధర్,గోపు రాజేంధర్ ,సెరిసెల రాజం,మంగ్రరపు దేవన్న,మంగరపు రాజన్న, మాలేపు రాకేష్,అసతి నడ్పి రాజం,దాసరి రంజిత్, లంక నరేష్, పట్నం రాములు,కుంబల నారయణ,తోపారపు,ప్రభాకర్, గుడ్ల జివరత్నం,చిట్యాల రాజు కుమార్, పోతరాజులు జంగ ముఖేష్ గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని, వివిధ గ్రామాల దేవాలయాలలో దొంగతనం

## కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్







ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 17 వేముల కుర్తి గ్రామంలో ని పెద్దమ్మ టెంపుల్ యొక్క తలుపులకు వేసిన తాళం పగలగొట్టి మూడు మాసాల బంగారు పుస్తెలు వెండి ముక్కు పిల్ల మరియు అదే గ్రామంలోని రామాలయం టెంపుల్ లో మూడు మాసాల బంగారం పుస్తెలు, అట్టి దేవాలయంలోని ఉండలు కూడా పగలగొట్టినారని మరి అదే విధంగా తిమ్మాపూర్ గ్రామంలోని పెద్దమ్మ టెంపుల్ లోని ఉండని పగలగొట్టి కొంత నగదు డబ్బులను మరియు విగ్రహం యొక్క రెండు మాసాల ముక్కుపుల్లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈరోజు తేదీ 17.5.2026 సమయంలో దొంగలించినారని వేములకుర్తి గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ అయిన కొబాజీ లక్ష్మీ నరసయ్య s/o గంగారాం అనున్నతుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి న ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్. సంఘటన స్థలాన్ని క్లూస్ టీం పరిశీలించడం జరిగింది.

# ఘనంగా విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలు : ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



జ్యోతి వెలిగిస్తున్న చేస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అన్ని శాఖల సహకారంతో విద్యా వారోత్సవాలు విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా ఆదివారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన "విద్యా విజయోత్సవం" ముగింపు వేడుకల్లో ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మే 11 నుండి మే 17 వరకు వారం రోజుల పాటు అత్యంత వైభవంగా విజయవంతంగా ముగిశాయని, వారం రోజుల పాటు జరిగిన ఈ విద్యా వారోత్సవాలలో స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లు ఉమ్మడిగా సమన్వయంతో ఎంతో కృషి చేశాయని అభినందించారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు, ఫలితాలు మెరుగుపడాలంటే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థికి కనీసం 75 శాతం హాజరు ఉండేలా ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలకు సరిగ్గా రాని విద్యార్థుల ఇళ్లను ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ స్వయంగా సందర్శించి, వారి సమస్యలను తెలుసుకుని, వారిలో ఉన్న ప్రతికూలతలను తొలగించి క్రమం తప్పకుండా బడికి వచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేవలం సాంప్రదాయ కోర్సులైన ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా సరికొత్త కెరీర్ గైడెన్స్ అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), డేటా సైన్స్, కోడింగ్, స్టాటిస్టిక్స్ వంటి సరికొత్త సాంకేతిక విభాగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే విద్యార్థుల ప్రగతిని సమీక్షించడానికి క్రమం తప్పకుండా తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యాశాఖలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్' ను, ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 'మిడ్ డే మీల్స్' ను ప్రభుత్వం ప్రారంభించనుందని, ఇది విద్యార్థుల ఆరోగ్యానికి, హాజరు శాతానికి ఎంతో తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యాశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు కలెక్టర్ రాజర్షి షా తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గత విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను (టాపర్స్), విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులను, కళాశాల ప్రిన్సిపాల్లను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఘనంగా శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆ తదుపరి బాల కేంద్రం పుస్తక నిధి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, ఏఎంఓలు లక్ష్మణ్, అజయ్ జిల్లాలోని పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, బోధన సిబ్బంది, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గకి కృతజ్ఞతలు తెలిపిన లింగట్ల గ్రామస్తులు




మారుమూల ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా నిర్మల్ నుంచి వడూర్ వయా కొరిటికల్, లింగట్ల, ఆరేపల్లి, తాండ్ర నిర్మల్ వెళ్లే విధంగా కృషి చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి లింగట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్ గారు ఉన్నారు

# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ముఖ్రా బి గ్రామాన్ని కూడా ఉత్తమ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేద్దాం
## ఖబరస్తాన్ కొరకు కాంపౌండ్ వాల్ మంజూరు చేస్తా



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సమావేశానికి హాజరైన ప్రజలు

అమృత తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చొడ మండలంలోని ముఖ్రా బి గ్రామంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ముఖ్యఅతిథిగా ఎంపీ గోడం నగేష్ మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. గ్రామస్తులు కోరిన కోరిక మేరకు గ్రామంలో సీసీ రోడ్లు మారుతూ సైడ్ డ్రైన్లు కచ్చితంగా మంజూరు చేస్తానని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కావాలని కోరారు కచ్చితంగా వచ్చే విడతలో ఇండ్లు సైతం మంజూరు చేసి ఇస్తామన్నారు. గ్రామస్తులు అందరూ ఐక్యతతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుకోవాలని దానికి తప్పకుండా సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 17, 2026: విద్యార్థులు కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాలు - విద్య విజయోత్సవ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు పైతరగతులలో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని, కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులు ఈ విజయమే అంతిమం అనుకోకూడదు అని, భవిష్యత్తులో మరింత కృషి చేస్తూ ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో 91.4 శాతం, 2024-25 లో 96.54 శాతం, 2025-26 లో 97.20 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడ్పాటుతో సాధ్యమైందని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 1 లక్ష 27 వేలు ఉండగా 2025- 26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 5000 పెరిగి 1 లక్ష 32 వేలుగా నమోదు అయిందని, తద్వారా 3.75 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయనడానికి విద్యార్థుల సంఖ్య, ఉత్తమ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాల విద్యార్థులను సన్మానించి ప్రభుత్వం ప్రకటించిన ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రము, జ్ఞాపికలను అందజేశారు. అమ్మకు అక్షరమాల(ఉల్లాస్) కార్యక్రమంలో విశేషంగా సేవలు అందించిన వాలంటీర్లకు, రాష్ట్రస్థాయిలో కళా వైభవం, హస్త కళలలో జిల్లా నుండి పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంస పత్రాలు, జ్ఞాపిక లు అందజేశారు. ప్రభుత్వ. స్థానిక సంస్థల పాఠశాలల్లో 10వ తరగతిలో లసెట్టి శ్వేత (582), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్, జాడి ఆంజనేయ ప్రసాద్ (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలమడుగు, కట్ల సాకేత (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ సాధించారని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల విభాగంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో మెండు అమూల్య (992) ఎం.పి.సి., తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల, కొమ్మల స్వతంత్ర (992) ఎం.పి.సి.,, తెలంగాణ మోడల్ స్కూల్ కాసిపేట, నక్క ఊర్వశి (991) బై.పి.సి., కేజీబీవీ మంచిర్యాల, అలిపి రెడ్డి వైశాలి (966), తెలంగాణ మోడల్ స్కూల్- మంచిర్యాల, పాల్ప్య స్రవంతి (986), కేజీబీవీ-తాండూర్, ఎం పి హెచ్ డబ్ల్యు విభాగం సాధించారని తెలిపారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో గుడిమల్ల శ్రీ వర్షిని, 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్నాద్ -అండర్ 17-వాలీబాల్ లో జాతీయస్థాయి, గాలి పెల్లి అను, 9వ తరగతి,, తెలంగాణ మోడల్ స్కూల్ మందమర్రి, అండర్ 17 ఫుట్ బాల్ జాతీయస్థాయి, కారు విష్ణు 8వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల బెల్లంపల్లి ,అండర్ 14 సాఫ్ట్ బాల్, జాతీయస్థాయిలో ఫలితాలు సాధించారని తెలిపారు. హస్త కళలు, సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన పోటీలో మంచిర్యాల జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు పొందిన బండ శాంకరి, స్కూల్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యంపల్లి, కాసిపేట మండలం, సుంకరి లక్ష్మి, స్కూల్ అసిస్టెంట్, ఎంపి,యు.పి.యస్. రడగంబాల బస్తి, బెల్లంపల్లి మండలం, బొలిశెట్టి బుచ్చన్న, ఎస్ జి టి, ఎంపీపీఎస్ గుడి రేవు, దండేపల్లి మండలం, ఏ.వెంకటరాజమ్మ, ఎస్జీటీ ఎంపీపీఎస్, విద్యానగర్, మందమర్రి మండలం లను జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్తలు ముత్యబోయిన భరత్ కుమార్, జంబోజు సత్తయ్య, కె.విజయలక్ష్మి, కుమ్మరి కృష్ణమూర్తి, అడిచెర్ల రాజ్ కుమార్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఆదిలాబాద్ మార్కెట్ పరిధి రైతుల జొన్నలకే ప్రాధాన్యం

## షెడ్యూల్ ప్రకారమే జొన్నలు తీసుకురావాలి : మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోకి వచ్చే రైతులు మాత్రమే జొన్నలను ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు తీసుకురావాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. దళారులు ఇతర ప్రాంతాల నుండి జొన్నలను ఆదిలాబాద్ మార్కెట్‌కు తీసుకువస్తున్నారనే సమాచారంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. ముందుగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతుల జొన్నల కొనుగోలు పూర్తిచేసిన అనంతరం జిల్లాలోని ఇతర ప్రాంతాల రైతుల జొన్నల కొనుగోలు చేపడతామని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం జొన్నలు తీసుకువచ్చిన రైతుల కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా అధికారులు కేటాయించిన షెడ్యూల్ ప్రకారమే మార్కెట్ యార్డుకు జొన్నలను తీసుకురావాలని కోరారు. శనివారం మార్కెట్ యార్డును సందర్శించిన శ్రీకాంత్ రెడ్డి కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని, మార్కెట్‌లో పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తామని తెలిపారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 17, 2026 : జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు అన్నారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి, చెన్నూరు మండలాలలోని ఏ ఎం వి గోదాములు, జైపూర్ మండలం రామారావుపేట లోని సుముఖ గోదామును అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా గోదాములకు తరలించడం జరుగుతుందని, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. వరి ధాన్యం దిగుమతిని త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం శంకర్ పూర్ లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ రాఘవేంద్ర, సి.ఐ. లతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతూ రైతులుతేమ శాతం చూసుకొని, తాలు, తప్ప, ఎలాంటి మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం

## రాజీవ్ గాంధీ ఆశయాలు యువతకు స్ఫూర్తి : బోరంచు శ్రీకాంత్ రెడ్డి





మీడియాతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తమిళనాడులోని శ్రీపెరంబదూర్ నుంచి ఢిల్లీలోని వీరభూమి వరకు కొనసాగుతున్న రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర ఆదివారం ఆదిలాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డితో కలిసి బోరంచు శ్రీకాంత్ రెడ్డి డీసీసీ కార్యాలయంలో జ్యోతి యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. రాజీవ్ గాంధీ దేశంలో సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. యువతకు కొత్త అవకాశాలు కల్పిస్తూ ఆధునిక భారత నిర్మాణానికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ మృతి దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ప్రతి ఏడాది రాజీవ్ గాంధీ స్మారక జ్యోతి యాత్ర నిర్వహిస్తున్న శామ్యూల్ ద్రవ్యం మరియు యాత్ర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని భర్తరఫ్ చేయండి : కేటీఆర్

అమృత్ తెలంగాణ కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గంలో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం మిన్నకుండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బాలికకు అన్యాయం చేయాలని చూశాయని, కానీ, ఆమెకు న్యాయం జరగాలని నిలబడి పోరాడింది బీఆర్ఎస్ పార్టీయే తెలిపారు. బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటం వల్లే బాలికకు కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రధానమంత్రి మోడీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారు. ఇది కేవలం నినాదాలకే పరిమితమైందని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన నిందితుడిని దాచి ఉంచి, బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసింది కేంద్రమంత్రే అని తెలిపారు. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు..

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం




నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!


శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది



బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.


# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది



గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com